# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 21 | జులై | 2023 | పేజీలు : 5


## బిఆర్ఎస్ నాయకుడికి నివాళులు అర్పించిన మంత్రి



**పెన్ పహాడ్ జూలై 20 మనం న్యూస్:** మండల పరిధిలోని దూపపహాడ్ గ్రామానికి చెందిన దొంగరి బజారయ్య ఇటివల మృతి చెందగా గురువారం విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మృతుని చిత్రపటానికి పూలవమాలవేసి నివాళులు అర్పించి, మృతుని కుటుంభానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఎంపిపి నెమ్మాది బిక్షం కాలు ఆపరేషన్ జరగడంతో ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిట్టు నాగేశ్వర్రావు, పేట జడ్పిటిసి జీడిబిక్షం, నాయకులు వెన్నె సీతరాంరెడ్డి, జానకిరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నగేష్, కృష్ణ, సోమయ్య, వైవి, తదితరులు పాల్గోన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలలో కోతలే
- రైతుబంధు, రైతు భీమా, 24 గంటల విద్యుత్ ఎత్తివేతకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి





**హుజూర్‌నగర్,జూలై20,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని కాంగ్రెస్, బీజేపీ పార్టీనాయకులు ఎన్ని కుట్రలు చేసిన రాష్ట్రంలో మళ్ళీ అధికారం బీఆర్ఎస్ పార్టీదే అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని శ్రీనివాస్‌పురం గ్రామంలో రైతువేధిక వద్ద గురువారం నిర్వహించిన రైతుల సమావేశానికి విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడు తూ.... దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రాలలో కూడా రైతుబంధు, రైతుభీమా, వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ అమలు కావడం లేదని కాని అధికారం కోసం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలపై విషం చిమ్ముతూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలల్లో కోతలు విధించడమే కాకుండా వ్యవసాయానికి 3గంటల విద్యుత్, రైతుబంధు, రైతుభీమా ఎత్తివేసేందుకు ఏఐసీసీ రహస్యజెండాను అమలు చేసేందుకు పూనుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచిత విద్యుత్‌పై ఎవరికివారే ప్రకటనలు చేస్తూ రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని రైతులు, ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు వారాసుడే రేవంత్‌రెడ్డి అని వ్యవసాయం పై కనీస అవగాహణ లేని కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకుల మాటలు నమ్మవద్దని కోరారు. అభివృద్ధి సంక్షేమమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని మళ్ళీ అధికారంలో బీఆర్ఎస్ పార్టీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్షా సమావేశం

- జిల్లా యస్.పి కె. అపూర్వ రావు ఐ.పి.యస్
- సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశం
- పంక్షనల్ వర్టికల్స్ ను సమర్ధవంతంగా అమలు చేయాలి
- అసాంఘిక కార్యకలాపాలు గంజాయి,జూదం, పి.డి.యస్ అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా

3 లో



## ఈవీఎంలపై అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుంది

– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**భువనగిరి, జూలై 20 (మనం న్యూస్):** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) లపై అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి తెలిపారు. గురువారం నాడు కలెక్టరేట్ కార్యాలయంలో ఈవీఎం ప్రదర్శన ద్వారా ఓటు హక్కు వినియోగంపై ఏర్పాటు చేసిన సంచార ప్రదర్శన (మొబైల్ వాహనం) రథాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్స్ ల గురించి తెలుసుకోవాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో, ఆలేరు తాసిల్దార్ కార్యాలయంలో మొత్తం మూడు ఈవీఎం అవగాహన కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ అవగాహన కేంద్రాలలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగం, మనం వేసే ఓటు ప్రక్రియ గురించి తెలుసుకోవచ్చని అన్నారు. జిల్లాలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి నియోజకవర్గానికి ఒకటి చొప్పున (2) మొబైల్ అవగాహన కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఓటు వేయు విధానంపై ప్రజలకు అవగాహన కోసం క్షేత్రస్థాయిలో మొబైల్ వాహనాల ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరూ అవగాహన కేంద్రాలు, మొబైల్ వాహనాల ద్వారా వారి యొక్క సందేహాలను నివృత్తి చేసుకొని నమూనా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ. భాస్కరరావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, భువనగిరి తహసిల్దార్ వెంకటరెడ్డి, రాజకీయ ప్రతినిధులు బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి బటు రామచంద్రయ్య, జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం. నాగేశ్వరా చారి, డిప్యూటీ తాసిల్దార్ సురేష్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ మారుతున్నామనే అసత్య ప్రచారాలు మానుకోవాలి

**– పార్టీ కోసమే పని చేస్తున్నాం... అందరి మద్దతు మాకే ఉంది..**

**కోదాడ,జులై 20మనం న్యూస్:** కాంగ్రెస్ పార్టీలోకి మారుతున్నామనే అసత్య ప్రచారాలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం బాబు హెచ్చరించారు .గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలోని కొందరు ముఖ్య నాయకులు తమ పబ్బం గడుపుకునేందుకు,మేము,శశిధర్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీకి మారుతున్నట్టుగా మీడియా ద్వారా నియోజకవర్గ ప్రజల్లో అలజడి సృష్టిస్తున్నారని,అసత్య ప్రచారాలు మానుకోవాలని ఘాటుగా స్పందించారు.పార్టీ మారుతున్నామని విషయాన్ని ఖండిస్తూ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవడం కోసం పార్టీ మారుతున్నామనే విషయాన్ని తెరమీదకి తెస్తున్నారని అన్నారు. ఈ నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమం మొదలుకొని నేటి వరకు పార్టీ అభివృద్ధికి కృషి చేసిన శశిధర్ రెడ్డి,జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు వారందరూ టిఆర్ఎస్ లోనే ఉండి వచ్చే ఎన్నికల్లో టికెట్ తెచ్చుకొని విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.కొందరు స్వార్ధ రాజకీయ నాయకులు చెప్పే మాటలు నమ్మి మీడియా వారు అసత్య ప్రచారాలు మానుకోవాలని. మీ దృష్టికి ఏవైనా విషయాలు వస్తే నేరుగా మమ్మల్నిసంప్రదించిన తర్వాతే వార్తా ప్రసారాలు జరపాలని మీడియా మిత్రులను కోరారు. విలేకరుల సమావేశంలో చిలుకూరు జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు,మున్సిపల్ కౌన్సిలర్లు గుండపనేని పద్మా నాగేశ్వరరావు,తిపిరిశెట్టి సుశీల రాజు,రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు రాయపూడి వెంకటనారాయణ,రామినేని సత్యనారాయణ, సుంకరి నాగయ్య,హసన్ అలీ,రామాచారి, నాగేశ్వర్రావు,సలిగాంటి లక్షణ,కంచుకొమ్ముల శంకర్ పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**గుండాల :** మండలంలోని తురకల షాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఉప్పుల మరమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా గ్రామంలోని యువత గ్రామస్తుల సహకారంతో మృతురాలు కుటుంబానికి గురువారం రోజున 52,000 వేల రూపాయలు 25 కేజీల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో అమరవాది వెంకన్న బొమ్మగాని రాజు పొన్నగని యాదగిరి పురుగుల మల్లేష్ ఉప్పుల దశరథ రమేష్ వంగూరు అనిల్ తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ ని కలిసిన చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, జులై 20(మనం న్యూస్ ):** ప్రగతి భవన్ లో పురపాలక శాఖామాత్యులు కల్వకుంట్ల తారక రామారావు ని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య కలసి చిట్యాల, నకిరేకల్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కెటిఆర్ నిధుల మంజూరుకు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే చిరుమర్తి తెలిపారు.

## బురద మయంగా గాంధీనగర్ కాలనీ వీధులు

**–సీసీ రోడ్లు నిర్మించి సమస్యలు పరిష్కరించాలి**

**–కాలనీ వాసులు**



**మోత్కూర్ :** చినుకు పడితే చాలు కాలనీ వీధులు బురదమయంతో మారిపోతున్నాయనీ వీధుల్లోనడ వాలంటే ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోనీ గాంధీనగర్ కాలనీలో చిన్న వర్షానికే వీధులు బురదమయంగా మారుతుందని పలు చోట్ల వీధి లైట్లు లేక రాత్రి వేళల్లో బయటకు రావాలంటే భయందోళనతో ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే అధికారులు స్పందించి సిసి రోడ్లు వేసి. వీధిలైట్లు ఏర్పాటు చేయాలనీ కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు

# రైతన్న లో చిగురిస్తున్న ఆశలు...

**బోరు బావుల కింద ఊపందుకున్న సాగు..**



**వేములపల్లి జూలై 20(మనం న్యూస్):** ప్రస్తుత వానాకాలం సీజన్లో ఆలస్యంగా వర్షాలు కురవడంతో రైతుల మోములో ఆశలు చిగురిస్తున్నాయి. ప్రతి ఏటా రైతులు వానా కాలానికి సంబంధించి విత్తనాలను రోహిణి కార్తెలో చల్లి నారుమళ్ళను సిద్ధం చేసుకునేవారు. కానీ ఈసారి సకాలంలో వర్షాలు కురువకపోవడంతో రైతులు పోసుకున్న నార్లు వర్షాలు కురవక మోడు వారాయి. బోరుబావుల కింద పోసిన వరి నార్లు నాటుకు రాగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మోడువారిన నార్లు ఊపిరి పోసుకోగా బోరు బావుల కింద రైతుల సాగు ఊపు అందుకుంది. నీటి ఆధారం లేని రైతులు మాత్రం సాగర్ డ్యాం నిండి సాగుకు నీరు ఎప్పుడు విడుదల చేస్తారని ఆశతో ఎదురుచూస్తున్నారు. లి వానాకాల సాగుపై రైతులు సందిగ్ధం..... రైతులు వానాకాలంలో సాగు కోసం ముందస్తుగా దుక్కులు దున్ని సాగు కోసం సిద్ధంగా ఉన్నారు. కానీ వానాకాలం పంట సాగుకు వ్యవసాయ అధికారులు గాని నీటిపారుదల అధికారులు గానీ షెడ్యూల్ ప్రకటించకపోవడంతో రైతులు సందిగ్ధంలో ఉన్నారు. కాలానికి అనుగుణంగా ఏ పంటలు వేయాలో సలహాలు ఇచ్చే అధికారులు లేక పోవడం ఒకవైపు, నేటి విడుదలపై స్పష్టమైన ప్రకటన లేఖ రైతులు అయోమయ స్థితిలో ఉన్నారు. అసంపూర్తి పనులతో రహదారులు అస్తవ్యస్తం.... గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారులుఅస్తవ్యస్తంగా తయారయ్యాయి. మండలంలోని పలు గ్రామాల్లోని అంతర్గత రహదారులు గుంతల మయం కావడంతో నీరు నిలిచి అధ్వానంగా తయారయ్యాయి. దీంతో వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భీమవరం సూర్యాపేట రహదారి పూర్తికాక అక్కడక్కడ వదిలేసిన రోడ్డు పనులతో వర్షాల కారణంగా గుంతలలో నీరు నిలవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. తక్షణమే రహదారి నిర్మాణ పనులను పూర్తి చేసి తొలగించాలని కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**నాంపల్లి, జూలై 20(మనం న్యూస్ ):** కేంద్రమంత్రి వర్యులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గంగపురం కిషన్ రెడ్డి గారి అరెస్ట్ మరియు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ,బీజేవైఎం కెసిఆర్ నాయకులని కార్యకర్తలను తెల్లవారుజామున నుండి అరెస్ట్ ను ఖండిస్తూ భారతీయ జనతా యువమోర్చ మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.

## చండూరు మండలంలో ప్రత్తి పంటలకు జీవం పోసిన వర్షాలు



**చండూరు, జులై 20 (మనం న్యూస్ )** :చండూరు మండలం లో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు ప్రత్తి పంటకు జీవం పోశాయి. మండలం వ్యాప్తంగా గత నెలలో విత్తనాలు నాటారు కానీ అప్పటినుంచి ఇప్పటివరకు చాలీచాలని వర్షాలు పడడం వల్ల రైతులు నిరాశకు గురయ్యారు. రైతుల విషయంలో వర్షాలు ఆశాజనకంగా ఉన్నాయి కానీ వృత్తిరీత్యా వివిధ పనులకు వెళ్లే వారికి స్కూలు విద్యార్థులకు కొంత ఇబ్బందికరంగా ఉందని ప్రజలు అంటున్నారు.

## చండూరు మండలంలో వీధి కుక్కల స్వైరవిహారం



**చండూరు – జూలై 20 (మనం న్యూస్ ):**

చండూరు మండలంలో వీధి కుక్కల బెడద ఎక్కువైంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైరవిహారం చేస్తూ చిన్న పెద్ద అని తేడా లేకుండా దాడులు చేస్తున్నాయి. దీంతో రోడ్డు వెంట నడవాలంటే ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. చండూరు మున్సిపాలిటీలో జనం సంచరించే మెయిన్ రోడ్ వెంబడి మాంసాహారం అమ్మే దుకాణాలు ఉండడం వలన అక్కడ కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతుండడం వలన రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది అని ప్రజలు వాపోతున్నారు. అంతేకాకుండా మూగజీవాలపై కూడా కుక్కల దాడులు జరుగుతున్నాయి. చండూరు మున్సిపాలిటీకి చెందిన బుచ్చయ్య మేకపై 10 వీధి కుక్కలు దాడి చేశాయని బాధిత రైతు తెలిపారు.

## నూతన ఆర్డీవో ను సన్మానించిన జగిని వెంకన్న



**నల్గొండ, జులై 20 (మనం న్యూస్ ):** నూతన ఆర్డీవో డి. రవి జగిని టెక్స్టైల్స్ అధినేత జగిని వెంకన్న మర్యాద పూర్వకంగా కలిసి బొకే, చేనేత శాలువా తో సత్కరించారు.. ఈ సందర్బంగా జగిని సేవల గురించి, ప్రతీ సంవత్సర చలివేంద్ర ములు,అనాధ ఆశ్రమం,సిట్టింగ్ బెంచెస్,ట్రాఫిక్ బారికేడ్స్ ,మట్టి గణపతి విగ్రహంల పంపిణి, మరియు ప్రజా కార్యక్రమం ల గురించి వివరించారు. ఈ సందర్బంగా ఆర్డిఓ రవి జగిని వెంకన్నను అభినందించి నారు.

# జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్షా సమావేశం

- జిల్లా యస్.పి కె. అపూర్వ రావు ఐ.పి.యస్
- సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశం
- పంక్షనల్ వర్టికల్స్ ను సమర్థవంతంగా అమలు చేయాలి
- అసాంఘిక కార్యకలాపాలు గంజాయి,జూదం,పి.డి.యస్ అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా

**నల్గొండ, జూలై 20 (మనం ప్రతినిధి ):** జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, విచారణలో ఉన్న కేసులను శాస్త్రీయ పద్ధతులతో విచారించాలని, శాస్త్రోక్తమైన పరిజ్ఞానాన్ని ఉపయోగించి పెండింగ్ కేసులు లేకుండా చూడాలని యస్.పి గారు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను యాక్షన్ ప్లాన్‌తో పాటు నాణ్యమైన విచారణతో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట పోలీసు శాఖ చేపట్టిన 16 ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్దవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన,సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అనుసరించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ కె.ఆర్.కె ప్రసాద రావు, డి.సి.ఆర్బి డి.యస్పి బి.రమేష్, డీఎస్పీలు, సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.



# పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా

- గుండెపోటు తో మరణించిన కుటుంబానికి చేయూత చెక్కు అందజేత
- అన్ని రకాలుగా అండగా నిలుస్తామని భరోసా
- జిల్లా ఎస్పీ కె. అపూర్వ రావు



**నల్గొండ –జిల్లా 20( మనం ప్రతినిధి ):** నల్లగొండ షి టీమ్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ గుండెపోటు తో మృతి చెందిన యాదగిరి గారి సతీమణి అరుణ గారికి రెండు లక్షల రూపాయలు అందజేసి జిల్లా యస్.పి గారు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి గారు మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాజ్, సెక్రెటరీ సోమయ్య, కుటుంబ సభ్యులున్నారు.

# చండూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

–తోకల చంద్రకళ –వెంకన్న మున్సిపల్ చైర్మన్



**చండూరు– జూలై 20 (మనం న్యూస్ ):** మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వీధి కరెంటు స్తంభాలు తడిగా కావడం వలన వాటి దగ్గరకు వెళ్లకుండా ఇంట్లోనే పిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాలి. మున్సిపల్ ప్రజలు అప్రమత్తంగా ఉండి పాత గోడలు పెంకుటిల్లలో శిథిలావస్థలో ఉన్న ప్రదేశానికి దూరంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్ళద్దని అన్నారు.

# బిఎల్ఓలకు శిక్షణ



**పెన్‌పహాడ్**
**జూలై 20 మనం న్యూస్:**
మండల పరిషత్ కార్యలయంలో గురువారం వివిధ గ్రామాల బిఎల్ఓలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రోరల్‌రోల్స్‌లో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ, ప్రక్రియాలో బిఎల్ఓల పాత్ర, విధుల బాధ్యత, కొత్త ఓటర్ నమోదు, చనిపోయిన వారిని ఓటర్ లీస్టు నుండి తప్పని సరిగా తొలగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శేషగిరిరావు, డిటి పద్మా, ఆర్ఐ స్వప్న, కట్టలయ్య, లాలు, తదితరులు పాల్గోన్నారు.

# ముందస్తు అరెస్టులతో బిజెపి నాయకులను నిర్భందించడం సిగ్గుచేటు



**చండూరు, జూలై 20 (మనం న్యూస్ )**
డబుల్ బెడ్ రూం ఇండ్ల పరిశీలనకై "ఛలో బాటసింగారం" కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి గారు పిలుపునివ్వగా బి ఆర్ యస్ ప్రభుత్వం పోలీసులచే బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులు చేయించడం సిగ్గుచేటని బిజెపి నాయకులు విమర్శించారు. పేద ప్రజలకు నిజంగా నాణ్యమైన డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు అరెస్టులు చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటం ఆపేది లేదన్నారు. అక్రమ అరెస్టులకు బిజెపి నాయకులు కార్యకర్తలు భయపడేది లేదని హెచ్చరించారు. ముందస్తు అరెస్టయిన వారిలో భారతీయ జనతా పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు కొరిమి ఓంకారం, అన్నెపర్తి యాదగిరి, జిల్లా పార్టీ నాయకులు దోటి వెంకటేష్ యాదవ్, కొత్తపాటి సతీష్, ఏనుగు వెంకట్ రెడ్డి, యువమోర్చ రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, తిరందాసు శ్రీను, ఐతరాజు మల్లేష్, పార్టీ ప్రధాన కార్యదర్శులు పందుల సత్యం గౌడ్, ముదిగొండ ఆంజనేయులు, యువమోర్చ అధ్యక్షులు సోమ శంకర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మాదగోని నాగార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కు వినతి

- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ప్రెస్ క్లబ్ సభ్యులు



**మోత్కూరు, జూలై 20 (మనం న్యూస్ ):**

మోత్కూరులో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మోత్కూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అనువైన స్థలాన్ని ఎంపిక చేసి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరు ప్రదీప్ శర్మ, బొడిగె శ్రీహరి, పంగ నర్సింగరావు, కూరెళ్ల వెంకటేష్, ఈదునూరి కృష్ణ, ఎండి. షాకీర్, కూరెళ్ల విష్ణు, అవిశెట్టి యాదగిరి, జిట్ట రాములు తదితరులు పాల్గొన్నారు.

# మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... ఎమ్మార్వో వెంకటేశం

**వేములపల్లి జూలై 20 ( మనం న్యూస్):**
మండల పరిధిలోని మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ వెంకటేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా మూసికి ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాల కారణంగా పెద్ద మొత్తంలో మూసికి వరద నీరు వచ్చి చేరడంతో మూసి తలుపులు తెరిచారని ఆయన పేర్కొన్నారు. మూసి పరివాహక ప్రాంతంలోని ఆమనగల్, లక్ష్మీదేవి గూడెం, చలిచీమలపాలెం, రావులపెంట, కామేపల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు అటువైపు వైపుకు వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని ఆయన హెచ్చరించారు.

# నిత్యం ప్రజల్లో ఉండేది కమ్యూనిస్టులే

**– ఇండియన్ ఏర్పాటు శుభపరిణామం**
**– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**హుజూర్‌నగర్,జూలై20,మనంన్యూస్:** దేశంలో 26 ప్రతిపక్ష పార్టీలతో ఇండియన్ కూటమి ఏర్పడడం శుభ పరిణామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు.గురువారం పట్టణంలో జరిగిన సీపీఐ జిల్లా సమితి రాజకీయ శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... నిత్యం ప్రజలలో ఉండేది కమ్యూనిస్టులే అని ఏ దేశంలో లేని బిన్న నాగరికతలు, ఆచారాలు, రాజకీయాలు ఉన్న భారతదేశంలో హిందుత్వం పేరుతో బీజేపీ చేస్తున్న ఆరాచక పాలనకు ముగింపు పల కాలన్నారు. తెలంగాణలో సీపీఐ బలంగా ఉన్న చోట పోటీ చేస్తామని మునుగోడులో కమ్యూనిస్ట్ పార్టీల ప్రాధాన్యత అన్ని పార్టీలకు తెలిసేలా ఫలితాలు వచ్చాయన్నారు. ప్రజా సంఘాల బలోపేతం తోనే పార్టీ మనుగడ ఉంటుందని సీపీఐ జాతీయ సమితి కార్యవర్గసభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. మనిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను ఆదుపు చేయడంలో బీజేపీ పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జాతీయ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లిశ్వరీ, పాలకూరి బాబు, ధనుంజయనాయుడు, ఉస్తేల నారాయణరెడ్డి, మండల వెంకటేశ్వర్లు, కష్ణారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, హనుమంతరావు, గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, కొప్పోజు సూర్యనారాయణ, మేకల శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## బిజేపి నాయకుల అక్రమ అరెస్టులు

**సూర్యాపేట టౌన్ జూలై 20 మనం న్యూస్:** బాట సింగారంలోని డబుల్ బెడ్ రూంలను పరిశీలించేందుకు రాష్ట్ర బిజెపి పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి ఆ పార్టీ నాయకులు తరలివెళ్లేందుకు ప్రయత్నించగా వారిని పేట పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లను ఇవ్వకుండా కాలయపన చేస్తు నిరుపేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇదేమని ప్రశ్నించే ప్రతి పక్షాలను అక్రమంగా అరెస్టులు చేసి బయబ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, సిఎం కేసిఆర్‌ను గద్దె దించేందుకు తెలంగాణ ప్రజలు సిద్దంగా ఉన్నారని, రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి వస్తే అర్హులందరికి డబుల్ బెడ్‌రూమ్‌లను నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు. అరెస్టైన వారిలో నాయకులు ఎండి అభిద్, దోసకాయల ఫణినాయుడు, ఆర్రుర్ శివ, మీర్ అక్బర్, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమ సహకారంతో పీర్లకొట్టం పునరుద్దరన పనులు



**పాలకీడు,జూలై20,మనంన్యూస్:** మండల పరిధిలోని జాన్‌పహడ్ గ్రామంలో పీర్ల ఉత్సవాల సందర్భంగా పీర్ల కొట్టం పునరుద్దరనకు డెక్కన్‌సిమెంట్స్ పరిశ్రమ సహకారంతో రూ. 3లక్షల రూపాయలు కేటాయించి పనులను చేపట్టడం జరిగింది. గురువారం పరిశ్రమ మేనేజర్ నాగమల్లేశ్వర్‌రావు పనులను ప్రారంభించి పీర్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఎస్‌వీ సుబ్బారావు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, పీర్ల చావిడి కమిటీ చైర్మన్ సైదావలీ, ప్రధాన కార్యదర్శి సైదులు, కోశాధికారి పిట్టల శ్రీనివాస్, ముజావర్ షేక్. బాబు, పరిశ్రమ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వర్‌రావు, ఫయాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ అంశాలపై అవగాహణ




**పాలకీడు/గరిడేపల్లి,జూలై20, మనంన్యూస్:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం తహశీల్దార్ కార్యాలయంలో మండల బూత్‌స్థాయి అధికారులకు ఓటర్ల జాబితా మార్పులుచేర్పులు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల డిప్యూటి తహశీల్దార్ కమలాకర్ మాట్లాడుతూ.... ఎలక్షన్ కమిషన్ అందించే సమాచారాన్ని తెలియబరుస్తూ బూతుల వారిగా ఓటర్ల జాబితాలో మార్పులుచేర్పులు, కొత్త ఓటర్ల నమోదు, ఎలక్షన్ నిర్వహణలో బీఎల్‌వోల పాత్ర అంశాలపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల డీటీ తహశీల్దార్ స్రవంతి, మాస్టర్ ట్రైనర్లు, మండల బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో....** ఓటర్ల జాబీతా తప్పులు లేకుండా రూపొందించాలని తహశీల్దార్ కార్తీక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం బీఎల్‌ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఓటర్ల జాబీతా, సవరణ, మార్పులుచేర్పులు తదితర అంశాలపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్లు సుధా, లావణ్య, బీఎల్‌వో ట్రైనర్లు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రామపంచాయితీ కార్మికుల రిలేనిరాహార దీక్షలు

**– నేడు కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి**

**హుజూర్‌నగర్,జూలై20,మనంన్యూస్:** గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు గురువారంకు 15వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో జీపీ కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొని మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కలెక్టర్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు పాల్గొన్నారు.




## ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి: ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**.....సాయినాథ ఆశీస్సులు అందరూ పొందాలి**



**చింతపల్లి జూలై 20(మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ పట్టణంలో గురువారం సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షుడు, కోశాధికారి కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో దేవాలయాల అభివృద్ధికీ నిధులు మంజూరు చేస్తూ....హిందు ధర్మ పరిరక్షణ కోకేసీఆర్ కృషి ఆమోఘమన్నారు. దేవరకొండలో గరుడాద్రి వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రూ. 6 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాల్వతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాల్ ఛైర్మన్ అలంపల్లి నరసింహ, సాయిసన్నిధీ ఆలయ కమిటీ ఛైర్మన్ మంచికంటి ధనంజయ్య, జడ్పీటీసీ సలహదారులు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇల్లందు శ్రవణ్, కార్యదర్శి సుధాకర్, పానుగంటీ మల్లయ్య, నీలా పాండరయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 15వ రోజుకు చేరిన పంచాయతీ కార్మికుల సమ్మె

**....నిర్లక్ష్య ృపు నీడలో అధికారులు**

**....పట్టించుకోని ప్రభుత్వం...ఇబ్బందుల్లో కార్మికులు**




**చింతపల్లి జూలై 20(మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల సాధన కోసం మండల కేంద్రంలో కార్మికులు చేస్తున్న నిరావధిక సమ్మె గురువారం 15వ రోజుకు చేరింది. ఈ మేరకు పలువురు కార్మికులు మాట్లాడుతూ......కనీస వేతనం రూ.20000 వేలు జీతం అందించి, ఉద్యోగ భద్రత కల్పించి తమకు భీమా సౌకర్యం కల్పించాలని సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరోనా వైరస్ విజృంభించిన తరుణంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవలు చేసిన ప్రభుత్వం మా సేవలను గుర్తించి సమ్మెపై చర్చలకు స్పందించకపోవడం చాలా బాధకరమన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**– ఎండీఆర్ పాఠశాల చైర్మన్ దామోదర్‌రెడ్డి**




**హుజూర్‌నగర్,జూలై20, మనంన్యూస్:** విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఎండీఆర్ ఉన్నత పాఠశాల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎండీఆర్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు విద్యార్థి సంఘం ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు చదువులతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునే లక్ష్యంతో ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా అవగాహణ కలుగుతుందన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా ఎన్నికలలో పాల్గొని తమ ఓటును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నలబోలు భూపాల్‌రెడ్డి, ఏవో పింగళి నర్సిరెడ్డి, ఎన్నికల ఇంఛార్జులు రమేష్, వెంకట్‌రెడ్డి, వెంకయ్య, శ్రీను, నరేష్, చిన్నబాబు, కృష్ణా, భగత్, మోయిన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాజ్యాంగం అమలులో ఉందా: బీజెపి



**సూర్యాపేట టౌన్ జూలై 20 మనం న్యూస్:** రాష్ట్రంలో డా. బిఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులో ఉందా, లేక కల్వకుంట్ల రాజ్యాంగం అమలులో ఉందా అని జిల్లా బిజెపి నాయకులు ప్రశ్నించారు. గురువారం బిజెపి రాష్ట్ర పిలుపు మేరకు బాట సింగారం డబుల్ బెడ్‌రూమ్ పరిశీలనకు వెళుతున్న పేట జిల్లా నాయకులను అక్రమంగా పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తు పట్టణంలోని తెలంగాణ విగ్రహం వద్ద సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.......కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి భద్రత కల్పించాల్సిన పోలీసులే అడ్డుకోవడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి కావొచ్చునని, కేంద్ర ప్రభుత్వం ప్రధాని మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 2 లక్షలకు పైగా ఇండ్లను తెలంగాణ కు మంజురు చేసి నిధులు కేటాయించిందని, సిఎం కేసిఆర్ ఇప్పటికీ లబ్ధిదారుల జాబితాను కేంద్రానికి పంపలేద న్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని మూడో విడుత ఇందిరమ్మ కాలనీలో 300లకు పైగా రెండుపడకల ఇండ్లను నిర్మించిన ఇప్పటికి లబ్ధిదారులకు కేటాయించకుండా మంత్రి జగదీష్‌రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.సూర్యాపేటలోని డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించేందుకు వెళ్లనీయకుండా పెన్‌పహాడ్, చివ్వెంల, సూర్యాపేట మండలం, పట్టణ నాయకులను అడ్డుకోవడం మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అహంకారానికి నిదర్శమని పేర్కొన్నారు. అర్హులైన పేదలకు రెండు పడకల గదులను కేటాయించేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అసెంబ్లీకన్వీనర్ కర్నాటి కిషన్, ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, ధనుంజయగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి నాయకుల అక్రమ అరెస్టులు



**సూర్యాపేట టౌన్ జూలై 20 మనం న్యూస్:**

బాట సింగారంలోని డబుల్ బెడ్ రూంలను పరిశీలించేందుకు రాష్ట్ర బిజెపి పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి ఆ పార్టీ నాయకులు తరలివెళ్లేందుకు ప్రయత్నించగా వారిని పేట పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లను ఇవ్వకుండా కాలయపన చేస్తు నిరుపేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇదేమని ప్రశ్నించే ప్రతి పక్షాలను అక్రమంగా అరెస్టులు చేసి బయబ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, సిఎం కేసిఆర్‌ను గద్దె దించేందుకు తెలంగాణ ప్రజలు సిద్దంగా ఉన్నారని, రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి వస్తే అర్హులందరికి డబుల్ బెడ్‌రూమ్‌లను నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు. అరెస్టైన వారిలో నాయకులు ఎండి అభిద్, దోసకాయల ఫణినాయుడు, ఆర్రుర్ శివ, మీర్ అక్బర్, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ నిరంకుశ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి

**: భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు డిమాండ్**



**చింతపల్లి జూలై 20(మనం న్యూస్):** రంగారెడ్డి జిల్లా బాటసింగారంలో రెండు పడక గదుల నిర్మాణ పనులను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్రఅధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి గురువారం పర్యటిస్తున్న నేపథ్యంలో చింతపల్లి మండల కేంద్రంలోని భాజపా శ్రేణులను పోలీసులు ముందస్తుగా ఆరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు మాట్లాడుతూ...కేసీఆర్ ప్రభుత్వంలో కేవలంలో అవినీతి పేరుకపోయి రాజకీయలబ్ధి కోసమే కాలయాపన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కుటుంబ పరిపాలనకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ప్రజాస్వామ్యంలో కేసీఆర్ రాచరికపాలన చేస్తూ....ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు అమాయక ప్రజల జీవితాలతో చెలగాటమాడుకోవడం తగదన్నారు. బాటసీంగారం వెళ్తుండగా పోలీసులు అక్రమ ఆరెస్టు చేసి సేష్టన్‌కు తరలించడం సిగ్గు చేటన్నారు. ఆరెస్టు అయినవారిలో భాజపా మండలపార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, సీనియర్ నాయకులు వెన్నం శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, బూతు అధ్యక్షుడు మోర వెంకటరమణ పాల్గొన్నారు.

## కమీషనర్‌కు వినతి పత్రం



**సూర్యాపేట టౌన్ జూలై 20 మనం న్యూస్:** పట్టణంలోని యాదాద్రి టౌన్ షిప్‌కు మిషన్ భగీరథ నీటిని వేరే పైప్‌లైన్ ద్వారా అందించాలని, టౌన్‌షిప్‌కు భగీరథ పైప్‌లైన్ కలపడంతో నీరు సక్రమంగా రావడం లేదని, వీధి దీపాలు లేకపోవడంతో కాలని వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి సత్యానారాయణ, రంగారెడ్డి, సైదులు, అనిల్, విద్యాసాగర్, తదితరులు పాల్గోన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి



**సూర్యాపేట టౌన్ జూలై 20 మనం న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగాల కొరకే కాకుండా తనకు నచ్చిన ఏదైనా వృత్తిని ఎంచుకుని స్వశక్తితో యువత ఎదగాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని ఈద్గారోడ్డులో నూతనంగా ఏర్పాటు స్వాతి ఫోటో స్టుడియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వృతి ఏదైనా ఇష్టపడి పనిచేస్తే ఫలితం దక్కుతుందని, అదేవిధంగా వినియోగదారులకు నాణ్యమైన సర్వీస్‌ను అందించి వారి మన్ననలను పొందాలని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, స్టుడియో యజమాని బండి అనిల్‌రెడ్డి స్వాతి, సురేష్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ఇండియా చీఫ్ మేనేజర్ పర్వతం శ్రీధర్, కరుణాకరాచారి, వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి, బాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## మూడు పంటలు నినాదం- మూడు గంటల కరెంటు కాంగ్రెస్ విధానం అనే నినాదం పేరిట ప్లకార్డ్‌తో నిరసన




**మిర్యాలగూడ జులై 20 (మనం న్యూస్):** రైతన్నలకు మూడు గంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ విధానంపై, కరెంటు కుట్రలపై మిర్యాలగూడ మండలంలోని ఆలగడప, కొత్త గూడెం గ్రామ రైతు వేదికల్లో గురువారం మూడు పంటలు నినాదం- మూడు గంటల కరెంటు కాంగ్రెస్ విధానం అనే నినాదం పేరిట ప్లకార్డ్‌తో నిరసన తెలిపి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసి అనంతరం రైతు సమావేశాన్ని నిర్వహించి తీర్మానాలు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి మరియు నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.. కార్యక్రమంలో యం.పి.పి నూకల సరళ, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ధనవత్ చిట్టిబాబు నాయక్, వైస్ యం.పి.పి అమరావతి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, మండల రైతు సమితి అధ్యక్షులు గడగొజు ఏడుకొండలు, మిర్యాలగూడ మండల పార్టి ప్రధాన కార్యదర్శి పిస్కే ప్రసాద్, పాక్స్ చైర్మన్ వేలిశెట్టి రామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ చిలుక విద్యాసాగర్, బిక్ష నాయక్, కట్టేబోయిన పాపారావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ పులి జగదీష్, మాజీ ఎం.పి.టి.సి, బి.ఆర్.ఎస్ నాయకులు పూసపాటి రాజయ్య, జెట్టి లింగయ్య, శ్రీకాంత్ రెడ్డి, జక్కనాగేశ్వరరావు, ధీరావత్ మంచా నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎం.పి.టి.సిలు, వార్డ్ మెంబర్లు, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, రైతులు, పాల్గొన్నారు.

## తిమ్మాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బింగి హరీష్



**జాజిరెడ్డిగూడెం, జూలై20(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని తిమ్మాపురం గ్రామం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బింగి హరీష్, ఉపాధ్యక్షునిగా మద్ది ఉజ్జిత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైరు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, మండల యూత్ అధ్యక్షుడు శీగ నసీర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వారి సన్మానించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు రత్నం లక్ష్మాజి, గోల్ కోటిరెడ్డి, రత్నం సంతోష్, మద్ది లింగరాజు, బొల్లం వెంకన్న, బింగి బాలరాజు, సంతోష్, శంకర్, మహేష్ గ్రామ నాయకులు , యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

**.....కంకణాల వెంకట్‌రెడ్డి**



**చింతపల్లి జూలై 20(మనం న్యూస్):** మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తం గా ఉండాలని అత్యవసరమైతే బయటకు రావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు. వాతావరణశాఖాధికారుల మేరకు బంగాళఖాతంలో అల్పపీడన ద్రోణీ బలపడుతున్న తరుణంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు, రైతులు విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్తు తీగలను తాకకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలు బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. ఆకాశంలో ఉరుములు-మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్న నేపథ్యంలో చెట్ల కిందకీ ఎవరూ వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలన్నారు.